నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | సెప్టెంబర్ 24. 2024 | www.navatelangana.com

మండల స్థాయి ప్రజావాణిలోని సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ మహబూబ్ నగర్



ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో వచ్చే సోమవారం నుంచి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడంలో భాగంగా మండల స్థాయిలోనే ఫిర్యాదులు పరిష్కరించడం వల్ల లబ్ధిదారులకు వెంటనే ప్రయోజనం కలుగుతుందన్నారు. అందువల్ల మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్ఠపరచనున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లా స్థాయిలో మాదిరిగానే ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలోని అధికారులందరూ, అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శులు సైతం హాజరుకావాలని ఆమె ఆదేశించారు. మండల స్థాయిలో ఫిర్యాదులు సమర్పించిన తర్వాత పరిష్కారం కాకపోతే, 15 రోజుల తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాలని ఆమె కోరారు. అభివృద్ధి కార్యక్రమాల పరిష్కారం నిమిత్తం మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యుల నుంచి వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలన్నారు. అనంతరం భూగర్భ జలాల వెలికితీ నియమాలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. సోమవారం ప్రజావానికి 72 ఫిర్యాదులు తెలిపారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డిఓ నవీన్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

పట్టాలున్నవారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లీవ్వాలి

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



సర్వే నంబర్ 523 లో పట్టా సర్టిఫికెట్లు అప్పగించిన వారికి డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని జెఎసి టిఎఫ్టియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ అర్బన్ మండల తహసీల్దార్ శ్రీ వి గాస్సీరాం నాయక్‌కి వారి కార్యాలయంలో టిపిజెఎసి,టియఫ్టియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు..523 సర్వే నంబర్ లో ఇంటి పట్టా సర్టిఫికెట్ కలిగిన వారినుండి 2018 సంవత్సరంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయం వారు ఇంటి పట్టా సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరికి విచారణ జరిపి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల హామీని నమ్మి పట్టాదారులు తమ పట్టా సర్టిఫికెట్లను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి 887 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందుటకు అర్హులుగా నిర్ధారిస్తూ జిల్లా కలెక్టర్‌గా రోనాల్డ్ రోస్ట్ గారు ఉన్నప్పుడు జాబితాను రూపొందించారు. వాస్తవానికి డబల్ బెడ్ రూములు పొందుటకు వీరు అర్హులు. కానీ వీరికి ఇవ్వకుండా గత ప్రభుత్వంలో తీవ్ర అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని టిపి జెఎసి, టిఎఫ్‌టియు నాయకులు ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలలో గతంలో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష, విపక్షా, వామపక్ష పార్టీల నాయకులు మరియు మీడియా, ప్రజాసంఘాలలో పలుకుబడి ఉన్నవాళ్లు కుమ్మక్కై సొంత ఆస్తి పంచుకున్నట్టు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచుకున్నారని వారు ఆరోపించారు.కార్యక్రమంలో టిపిజేఏసీ జిల్లా కోకన్వీనర్ పి యాదగిరి,జిగట్టన్న, టిఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఖలీల్, మహబూబ్‌నగర్ పట్టణ కార్యదర్శి జలాల్ పాస తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి కోసమే 'పరిశ్రమలు'

- స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అధికారి ఎస్ కే శర్మ

నవతెలంగాణ- నవాబుపేట

యువత స్వయం ఉపాధి కల్పనలో బాగంగా చిన్న తరహా పరిశ్రమలు స్థాపన చేయాలని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ న్యూఢిల్లీ అధికారి ఏ ఎస్ కే శర్మ పేర్కొన్నారు. సోమవారం మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం పోమాల్ గ్రామంలో పాలమూరు రైతు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సీతాఫల్ ప్రాసెసింగ్ నూతన యూనిట్ ప్రారంభోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసం తర్వాత స్వయం ఉపాధి వైపు యువత రావాలని పిలుపునిచ్చారు .గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పరిశ్రమలు స్థాపించేందుకు అనేక అవకాశాలున్నాయన్నారు. సైంటిస్ట్ జి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ సీతాఫలం అనేక రుగ్మతలకు మందుగా పనిచేస్తుంద న్నారు.హార్టికల్చర్ జిల్లా అధికారి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సీతాఫలం సాగు చేసేందుకు హార్టికల్చర్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని అందజేస్తామని చెప్పారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధికారి చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా ప్రపంచంలోనే అత్యుత్తమ సీతాఫలానికి కేరాఫ్ అడ్రస్ గా మారాలన్నారు. పాలమూరు రైతు డెవలపర్ సొసైటీ సీతాఫల్ ప్రాసెస్ యూనిట్ ప్రారంభించడాన్ని అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు వినోద్ రావు, రంగారెడ్డి జిల్లా పూర్వపు అధ్యక్షులు గడిగే గజేందర్ గౌడ్, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి ,కార్యదర్శి పప్పు నరేందర్ రెడ్డి ,నవాపేట్ మండల అధ్యక్షులు జెట్టి రాములు ,కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి ,ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్ష ,కార్యదర్శులు ,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు .

షార్ట్ సర్క్యూట్ తో జెసీబీలో చెలరేగిన మంటలు

నవతెలంగాణ జడ్చర్ల



జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు మధురానగర్ లో నివాసం ఉంటున్న ఖిల్లఘనపూర్ అంతాయి పల్లికి చెందిన శివకుమార్ జెసిబి ఎప్పటిలాగానే రోజు పనికి వెళ్లి తిరిగి రాత్రికి తను ఉండే ఇంటి పక్కనే జెసిబి పార్క్ చేసేవాడు సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో షాట్ సర్క్యూట్ జరిగి జెసీబీ లో మంటలు చిలరేగాయి. మంటల తాకిడికి జెసీబీ అద్దాలు పెద్ద శబ్దంతో పగలడంతో చుట్టుపక్కల వాళ్ళు లేచి చూడగా జెసీబీ మంటలో కాలిపోతుంది. ఇది గమనించిన పక్కన ఇంటివాళ్లు వెంకయపల్లినర్సింహారెడ్డి మరియు భాస్కర్ గౌడ్, భీమయ్య ధైర్యం చేసి నీళ్లుచల్లి జె సీబీ లోనీమంటలను ఆర్పి వేశారు. జెసిబి ఓనర్ శివకుమార్ తనకు భారీ నష్టం జరిగిందని మాకు న్యాయం చేయాలని కోరారు.

సిగ్నల్ గడ్డ రోడ్డుకు 30 రోజుల్లో మోక్షం

నవతెలంగాణ- జడ్చర్ల



సిగ్నల్ గడ్డ రోడ్డుకు 30 రోజుల్లో మోక్షం. నేషనల్ హైవే అథారిటీకి ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు.వెంటనే చర్యలు తీసుకుంటామన్న అధికారులు త్వరలో తీంసున్నాయని తెలిపారు. జడ్చర్లవాసుల కష్టాలు జడ్చర్లవాసులకు సంకటంగా మారిన సిగ్నల్ గడ్డ రోడ్డు సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తా మని నేషనల్ హైవే ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.

ఒకే రోజు 41 కాన్పులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబ్ నగర్‌లో 24 గంటల్లో 41 కాన్పులు జరిగా యని సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో చిన్న పిల్లలను పత్రికా విలేకరులకు చూపించారు. ఈ 41 కాన్పు లో నార్మల్ డెలివరీ 10, సిజరియన్స్ డెలివరీలు 31 జరిగాయని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సంగీత, డాక్టర్ లక్ష్మి పద్మప్రియ, డాక్టర్ ఆశాజ్యోతి, డాక్టర్స్ పూర్తి, డాక్టర్ సరిత,డాక్టర్ అర్చన, డాక్టర్ సోఫియా, డాక్టర్ రోహి, డాక్టర్ సహనాజ్ ,, డాక్టర్ సురేఖ పాల్గొన్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ లు డాక్టర్ జరీనా, డాక్టర్ దుర్గా, డాక్టర్ గణేష్, డాక్టర్ ఈసిన్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ- జడ్చర్ల



సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి కేవీపీఎస్

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో చలో సంక్షేమ భవన్ హైదరాబాద్ తరలి వెళ్లారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పోలే జగన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల మెస్ చార్జీలు 2500 రూపాయలకు పెంచాలని, కాస్మొటిక్ చార్జీలు బాలికలకు 500 రూపాయలు,బాలురకు 300 రూపాయలు ఇవ్వాలన్నారు. సొంత భవనాలను నిర్మించి,మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మీదేవి, కావలి పరశురాం, పోలే నాగరాజు, శంకర్, సాయిలు,అలివేలు,భీమయ్య,హాస్టల్ విద్యార్థులు సునీల్,తమన్, బాలరాజు, వినోద్, పవన్, రాజేష్, యాదగిరి, మల్లేష్, శివ, చరణ్, శివరాం, తదితరులు పాల్గొన్నారు

మురుగులో పల్లెలు

- అధిక వర్షాలకు గ్రామాలు నీటిమయం
- ముగిసిన సర్పంచుల పదవీకాలం
- స్థానికంగా లేని పంచాయితీ కార్యదర్శులు
- విడుదల కాని కేంద్రం నిధులు
- ఆందోళనలో పల్లెలు

మా పదవీ కాలం ముగిసింది. అధికారం లేకుండా ఏపనులు చేయలేం. గ్రామ సమస్యలు మాకేమెరుక. పంచాయితీ కార్యదర్శి ఉన్నారు కదా అతనితో పనులు చేయించుకోండి అంటూ ఐదేళ్లపాటు సర్పంచుగా బాధ్యతలు నిర్వహించిన నాయకులు అంటున్న మాటలివి.కేంద్రం నుంచి నిధులు లేవు.నిర్వహణ భారం అధికమైయ్యింది. నిధులు ఎక్కడి నుండి తెచ్చి పనులు చేయాలి. కురుస్తున్న వర్షాల వల్ల అనేక కాలనీలో జలమయ్యాయి. పారిధ్యవేతనాలు, ఇఎంఐలు చెల్లించడానికే నిధులు లేవు. నిలిచిన నీటిని తొలగించాలన్నా...డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం నిధులు ఎక్కడి నుంచి తేవాలని పంచాయితీ కార్యదర్శులు చేతులు ఎత్తేశారు.దీంతో గ్రామాలలో మురుగు నీటివల్ల దోమల వల్ల రోగాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





ఉమ్మడి జిల్లాలో గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలవల్ల పల్లెలు మురుగులో మునిగి తేలుతున్నాయి. పల్లెలు, మున్సిపల్ కేంద్రాలలోని లోతట్టు ప్రాంతాలలో నీరు చేరి దుర్గందం వెదజల్లుతోంది.సమస్యలు గుర్తించి పనులు చేయడానికిసర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు పదువుల్లో లేరు.దీంతో సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు. ఐదేళ్లపాటు విధుల్లో ఉన్న సర్పంచులు సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలో 1684 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఎంపీటీలు మహబూబ్ నగర్‌లో 169, వనపర్తిలో 114, గద్వాలలో 141, నాగర్‌కర్నూల్‌లో 147, నారాయణ పేటలో 148 మంది ఉన్నారు. 7420 పంచాయితీ కార్మికులు పనులు చేస్తున్నారు.మున్సిపల్‌లో తప్ప మిగితా స్థానిక ప్రజాప్రతినిధులు అంతా అధికారం కోల్పోయారు. ఎన్నికలు జరిగి ప్రజాప్రతినిధులు రాకపోవడంతో స్థానికంగా పాలన అస్తవ్యస్థంగా మారింది.నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామంలో కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇంటి నుంచి లాలు, కురువ రాములు ఇంటి వరకు మోకాళ్ల లోతు నీళ్ల మల్లుకున్నాయి.కాలనీలు అంతా చెరువులను తలపిస్తున్నాయి.సుధాకర్‌రెడ్డి ఇంటి నుంచి బర్ల యాదవరెడ్డి ఇళ్ల, బర్ల కిష్టారెడ్డి, ఆశోక్‌రెడ్డి సదానందం. కాశన్న, శ్రీనయ్య ఇండ్ల సమీపంలో వర్షం నీరు నిలిచింది. ఇక్కడ డ్రైనేజీ లేకపోవడంతో నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది.ఇదే పరిస్థితి బిజనపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉంది. ఇక నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సైతం ఇదే పరిస్థితి నెలకొన్నది. గంగ థియేటర్, ఎస్సీకాలనీ, బీసీ కాలనీలతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మురుగు నీటితో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.ఇబ్బందులను ప్రత్యేక అధికారులు సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.

సమస్యలు రాకుండా చూస్తున్నాం.

గ్రామాలలో విస్తారమైన వర్షాల వల్ల సమస్యలు తీవ్ర మయ్యాయి.లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వతో దోమల వల్ల జ్వరాలు వచ్చే అవకాశాలున్నాయి. పారిశుధ్య కార్మికులు చెత్త చెదారం తొలగిస్తూ... దోమల నివారణ చర్యలు చేపడుతున్నారు.ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకొస్తే.. పరిష్కారం కోసం శాయిశక్తుల కృషి చేస్తాం.

శ్రీనివాసులు ఎంపీడీఓతెలకపల్లి,నాగర్‌కర్నూల్ జిల్లా

ఇళ్లలోకి వర్షం నీరు వస్తోంది

మేము ఇంటికి వెల్లాలంటే మోకాళ్లలోతు నీటిలో నడవాల్సి వస్తోంది. నీళ్లలో పాములు తేళ్లు వస్తున్నాయి. రాత్రి పూట ఇంటి చేరాలంటే బయం బయంగా ఉంది. చెరువును తలపించే నీటిని బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలి.

రామచంద్రం, రాములు,లాలు,
నడిగడ్డ, తెలకపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా

మోడీ తెచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ -మహబూబ్ నగర్



కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు టి ఎన్‌టీయూసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలను ఖండిస్తూ, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, బ్లాక్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టిఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాగానే నాలుగు లేబర్ కోడ్‌లని అమలు చేయడానికి పూనుకున్నది,8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మికులతో పని చేయించడానికి పూనుకున్నదన్నారు. కార్మికులందరికీ సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనాన్ని అమలు చేయకుండా దేశంలో కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ, కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, సీఐటీయూ టౌన్ కార్యదర్శి జి రాజ్ కుమార్,రాములు,ఏఐటీయూసీ నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జడ్చర్ల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బ్లాక్ డే నిర్వహించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కృష్ణ,సాగర్, చెన్నకేశవులు ,నర్సింలు, అరుణ్ కుమార్‌యాదమ్మ,దేవమ్మ ఇందిరా, చిన్నమ్మ ,లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

27న ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జన



మహబూబ్ నగర్ : ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్న చలో హైదరాబాద్‌నీ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు సోమవారం. అక్షర జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచిన రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయట్లేదన్నారు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జిలను 3 వేలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సుమారు 8 వేల కోట్లకు పైగా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందన్నారు. అధ్యాపకుల కొరతతో తెలంగాణ విద్యారంగం నేడు సంక్షోభంలో ఉంది. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడాన్ని నిధులు ఇవ్వడం లేదు ,ప్రభుత్వ అండతోనే కార్పొరేట్ మాఫియా కోచింగ్ సెంటర్లు ,ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు ర్యాంకులు ఆశ చూపి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈనెల 27న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు,శివ ,రమేష్ ,రాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కృష్ణ



జడ్చర్ల : మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.కృష్ణ అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల, మున్సిపల్ కార్మికుల సమస్యలపై సోమ వారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్యని కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ పట్టణ కమిటీ నాయ కులు ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, ఉపాధ్యక్షులు కేశవులు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన చలో కలెక్టరేట్ ఆఫీస్ ధర్నా కార్యక్రమం ఉందన్నారు.అలాగే అక్టోబర్ 8వ తేదీన చలో హైదరాబాద్ మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య , మున్సిపల్ కమిటీ సభ్యులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సైన్స్ విద్యార్థులు మెడికల్ ఎగ్జిబిషన్ సందర్శన



మహబూబ్ నగర్ : స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలోని జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవ త్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులు ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ను సంద ర్శించారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ జంతుశాస్త్ర విభాగపతి డాక్టర్.ఎం. ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ శివప్రసాద్, ఎం. వెంకట రమణమూర్తి, అదిబాతాజ్, యూఎస్. సోనాలి, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రతి వేసవి సెలవులలో బదిలీవ్వడానికి కృషి చేస్తాం



మహమ్మదాబాద్: ఉపాధ్యాయు లకు ప్రతి వేసవి సెలవులలో బదిలీలతో పాటు, పదోన్న తులు ఇవ్వడానికి కృషి చేస్తామని పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బాలుర పాఠశాలలో సోమవారం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామచందర్ రాథోడ్ ఆధ్వర్యం లో ఉమ్మడి గండీడ్ మండలం ఆయా పాఠశాలల్లో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.గత ప్రభుత్వం పది సంవత్స రాల్లో రాష్ట్రంలో అధికారములో ఉండి విద్యా వ్యవస్థను పట్టించు కోలేదు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యావ్యవస్థ అభివృద్ధికి బదిలీలు,పదోన్నతులు,చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారన్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్, ప్రెసిడెంట్ నాగిరెడ్డి ల ఆధ్వర్యం లో మహమ్మదాబాద్,గండీడ్ మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. మహమ్మదాబాద్ మండల అధ్యక్షునిగా జై సూర్య నారాయణ,ప్రధాన కార్యదర్శిగా అన్నపూర్ణ, విశాల్,గండీడ్ మండల అధ్యక్షుడిగా మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంజీవరెడ్డిలను ఎన్నుకున్నారు.

మల్టీ పర్పస్ వర్కర్లకు వైద్య సేవలు

నవతెలంగాణ -నవాబుపేట

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీఓ జయరాం నాయక్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంపులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ మల్టీ పర్పస్ వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ బద్రు నాయక్,ఏపీఓ జ్యోతి, ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్ తేజశ్రీ ,డీపీఎంఓ కృష్ణయ్య, ఫార్మసిస్ట్ రాఘవేందర్, అవినాష్, రాములు ,బాలమ్మ శ్రీనివాసులు,విజయ, జయశీల శరభ లింగం భవాని సింగ్, శ్రీనివాసులు, శారద ,పుష్ప, సంతోష, శకుంతల, రమాదేవి, బాలేశ్వరి ఆశా కార్యకర్తలు నిర్మల ,లక్ష్మి, మాధవి,సరోజ నర్సింగమ్మ నూర్జహాన్‌రాజేశ్వరి పుష్ప పాల్గొన్నారు.

నేషనల్ కరాటే టోర్నీలో ఉజెఫ్ షరీఫ్ ప్రతిభ

మహబూబ్‌నగర్ : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆది వారం జరిగిన నేషనల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్ లో కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థి ఉజేఫ్‌షరీఫ్ ప్రతిభ చాటా డు. ఓపెన్ కటా విభాగంలో ఉజేఫ్ షరీఫ్ బంగారు పతకం సాధించడం తోపాటు గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించాడు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ సోమవారం జిల్లా కేంద్రంలో ఉజేఫ్ షరీఫ్ ను అభినందించి ఘనంగా సత్కరించారు.కరాటే టోర్నీలో విద్యార్థి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం గర్వంగా ఉందన్నారు. కింగ్ ఫోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులు అంతర్జాతీయ, జాతీయ కరాటే టోర్నీల్లో పతకాలు సాధిస్తుండడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో జహంగీర్ పాషా ఖాద్రీ,కింగ్ షోటోకాన్ వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫిక్ పటేల్, ప్యాట్రన్ లక్ష్మణ్, బ్లాక్ బెల్ట్ విద్యార్థి అర్ష్ జమీల్, ఐఎన్టీయూసీజిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నుండి వచ్చి టాస్క్ సీఓఓగా ఎదిగి

- మొదట సుంకిరెడ్డి సుధాకర్‌రెడ్డి
- యువతలో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీస్తూ
- అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్న వైనం

గ్రామీణ ప్రాంతం రైతు కుటుంబంలో పుట్టి మట్టిలో అక్షరాలు దిద్ది ఉన్నత శిఖరాలకు ఎదిగిన ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మొదట ఉపాధి కోసం అమెరికా వెళ్లాడు. అతర్వాత అతనే సొంతంగా పరిశ్రమలు పెట్టారు. ప్రజాసేవే లక్ష్యంగా మొదట మాతాత గారైన సుంకిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేరుతో పౌండేషన్ పెట్టి సేవలు నిర్వహించిన ఆయన అతర్వాత విస్తృతంగా సేవలు అందించడానికి అయన ఐక్యత పౌండేషన్ ఏర్పాటు చేసి వేలాది మందికి సహాయ సహకారాలు అందించారు.పట్టుదలతో కాంగ్రెస్‌లో చేరి అంచెలంచెలుగా రాజకీయంలో ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీర్వాదంతో నేడు టాస్క్ సీఓఓగా ఎదిగిన సందర్భంగా ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవతెలంగాణ : కుటుంభ నేపథ్యం చెప్పండి ?

సుంకిరెడ్డి : నేను వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామంలో ఒక రైతు కుటుంభంలో పుట్టాను.నాన్న సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అమ్మ సుభాషిని.మాది వ్యవసాయ కుటుంభం.మాకు 70 ఎకరాల సాగు భూమి ఉంది. నాకు తోడు అక్క దీపారెడ్డి ఆమె ఇప్పుడు అమెరికాలోనే ఉన్నారు.ఆమెకు వ్యాపారముున్నది. సొంతూరిలోనే గురువు మంగళపల్లి బగవాన్‌రెడ్డి మట్టిలో అక్షరబ్యాసం చేయించారు, నేను చిన్నప్పటి నుండే విద్యబ్యాసంలో ప్రతిభ కనబిరిచే వాడినని మా అమ్మ నాన్నలు చెబుతుంటారు.

నవ: మీ విద్యాబాసం ఎక్కడ జరిగింది.?

సుంకిరెడ్డి : నేను ఒకటి రెండో తరగతి వరకు మా సొంతూరు చౌదరిపల్లిలోనే చదివాను. మూడు నాలుగు ముద్విన్, ఐదు ఆరు ఆమనగల్, ఏడు ఎనిమిది మహబూబ్‌నగర్, తొమ్మిది పదోతరగతి వరకు హైదరాబాద్‌లో చదివాను. ఇంటర్ హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్, చైతన్యబారతిలో ఇంజనీరింగ్ చేశాను. ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీ ఓయూలో పూర్తి చేశాను. అతర్వాత ఉద్యోగ రిత్యా నేను అమెరికా పోయాను.

నవ:మీరు ఆర్థికంగా ఎదిగిన తీరుపై విశ్లేషించండి ?

సుంకిరెడ్డి : నేను ఉద్యోగ రీత్యా 2005లో అమెరికా వెళ్లాను. అమెరికాలో 18 ఏళ్లపాటు ఉన్నాను. 2010 నుంచి సొంత కంపెనీ ఏర్పాటు చేశాను.ఏడు కంపెనీలలో భాగస్వామ్యంగా ఉన్నాను.100 మందికి పైగానే ఉపాధి కల్పిస్తున్నాను. 2013లో మాతాత గారైన సుంకిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేరుతో ఒక పౌండేషన్ ఏర్పాటు చేశాను. దాని ద్వారా మా సొంత ఊరిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాను. పరిగి మండలం చౌదరిపల్లిలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నాను.ఐదు కోట్లతో హనుమాన్ దేవాలయం నిర్మించాను. మేఘా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి అనేక మందికి ఉచిత వైద్యం అందించాను. ప్రభుత్వ పాఠశాలకు ఉచిత తాగునీటి వసతి కల్పించాను. సుధాకర్‌రెడ్డి పౌండేషన్ అయితే పరిమితమైన సేవలే ఉంటాయన్న ఉద్దేశ్యంతో 2021లో ఐక్యతా పౌండేషన్ ట్రస్టు ఏర్పాటు చేశాను.



నవ: ప్రధానంగా మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి ?

సుంకిరెడ్డి : ప్రధానంగా మన దగ్గర అనేక విధాలుగా వెనకబాటు తనం ఉంది. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాది , సంక్షేమం కొరవడి అనేక మంది దూర ప్రాంతాలకు వలస పోతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 130 గుడులు పునర్నిర్మాణంతో పాటు కొత్త గుడులు సైతం నిర్మించాను. వెల్దండ మండలం కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల రూములు, టాయిలెట్స్, పర్నీచర్, ఏడున్నర లక్షలతో నిర్మాణం చేయడం జరిగింది. చౌదరిపల్లి రోడ్డు కోసం రూ. 40 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. చౌదరిపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికీ ముగ్గురు వలంటీర్లకు వేతనాలు ఇస్తున్నాం. రోడ్లకోసం ఇప్పటికే రూ. కోటీకి పైగా ఖర్చు చేశాను.వాటర్‌ప్లాంట్లకు రూ. కోటిన్నర ఖర్చు చేశారు. 9 అంబులెన్సులు ఏడాది పాటు నడిపి కోటి ఖర్చు చేశాను. ఇంకా మూడు అంబులెన్సులు నడుస్తున్నాయి.మహిళలకు కుట్టు శిక్షణ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పడేవారికి శిక్షణ అందించాం. క్రికెట్‌లో ఇప్పటి వరకు 4 వందల మ్యాచులు ఆడారు. వీరికి అడుకోవడానికి క్రికెట్ కిట్స్ అందజేశాం.వీటి కోసం 50 లక్షలు ఖర్చు చేశాను. రంజాన్‌పండగకు ఫ్రూట్స్ అందజేశాం.

నవతెలంగాణ : టాస్క్ ద్వారా ఇంకా మీరు ఎటువంటి కార్యక్రమాలు చేయనున్నారు ?

సుంకిరెడ్డి : రాష్ట్ర ముఖ్యమంత్రి నన్ను గుర్తించి నాకు టాస్క్ సీఓఓగా బాధ్యతలు ఇవ్వడం సంతోషం. వారికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముఖ్యంగా టాస్క్ ద్వారా నేను యువతకు దగ్గరవుతున్నానన్న సంతోషం ఉంది. సమాజంలో యువత అత్యంత కీలకం.వీరు ఎప్పుడూ నిర్వీర్యం కారాదు. అందుకే వీరిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి నేను గతంలోనే కృషి చేశాను. పోలీసు శిక్షణ, మహిళలకు కుట్టుమిషన్లపై అవగహన తధితర అనేక అంశాలపై నేను దృష్టి పెట్టాను. అందుకే నాకు టాస్క్ సీఓఓగా అవకాశమిచ్చారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వివిధ పరిశ్రమలు, అనేక రంగాలలోకి యువతను పంపడమే నేను లక్ష్యంగా పనిచేస్తున్నాను. రెండేళ్లలలో యువతలో ఉన్న నిరాశను పారదొలి ఉత్సాహాన్ని నింపడం కోసం నేను 24 గంటలు పనిచేస్తాను.

ప్రజావాణి ద్వారా సమస్యలను పరిష్కరించుకోండి: ఏఎస్పీ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి ద్వారా జిల్లా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్సై, సీఐలకు ఫోన్ చేసి కేసుకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 20 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

ప్రపంచ పరిణామాల్లో అద్భుత ఘట్టం

- శ్రీలంకలో ఎగిరిన ఎర్రజెండా
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎం.డీ.జబ్బార్



నవతెలంగాణ-వనపర్తి

ప్రపంచ పరిణామాలలో శ్రీలంకలో అద్భుత ఘట్టం ఆవిష్కరింపబడిందని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ సోమవారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రియ శిష్యగణంలో ఒకడైన నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి నేత, జనతా విముక్తి పెరమున (జేవీపీ) పార్టీ అధినేత, మార్కిస్టు పార్టీ నేత కామ్రేడ్ అనుర కుమార దిస నాయకే శ్రీలంక దేశాధ్యక్షుకుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళిని ప్రకటించినట్లు శ్రీలంక ప్రజలు తమ గుండెల్లో కామ్రేడ్ ఏచూరి ప్రియ శిష్యుడిని అధ్యక్షుడిగా గెలిపించుకున్నారని పేర్కొన్నారు. వారికి వనపర్తి జిల్లా కమిటీ నుండి విప్లవ జేజేలు తెలుపుతున్నానన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి ప్రజావాణి హాల్లో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవితో కలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజావాణికి మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించారాదన్నారు. వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదదారుడికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

పరిశుభ్ర భారతావని నిర్మాణంలో భాగస్వాములు కావాలి

గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన భారత దేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశమంతటా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై సంతకాల సేకరణ, సెల్ఫీ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తొలి సంతకం చేసి అధి కారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకునేందుకు వారంలో రెండు గంటలు చొప్పున సంవత్సరానికి 100 గంటలు పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి తమ పరిసరాలను, తద్వారా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కోతుల బెడద నుంచి కాపాడండి

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో కోతుల బెడద అధికమైందని వాటి భారి నుంచి కాపాడాలంటూ సోమవారం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకుడు అక్కల మహదేవన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కోతులు విచ్చల విడిగా తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల బ్యాగులను, బుక్కులను, ఇండ్లలోకి చొరబడి ఆహారపదార్థాలు, ఇతర వస్తువులను లాక్కెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని తరమడానికి బెదిరిస్తుంటే మనుషులపై దాడి చేస్తున్నాయన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే వాటిని గ్రామం నుంచి తరలించి ప్రజలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండి ఖాజామైనొద్దీన్, నాయకులు సత్యనారాయణ గౌడ్, చుక్క మాసన్న, గోపాల్, మన్యం, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌సెంటర్లలో అవకతవకలపై విచారణ చేపట్టండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో జరుగుతున్న అవకతలపై విచారణ చేపట్టాలంటూ ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ రేవల్లి, వీపనగండ్ల, ఖిల్లా ఘనపూర్, ఆత్మకూరు మండలాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఆయాలకు సబ్బులు, గ్లౌజ్ లు, అప్రాన్ లు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా ఏజెన్సీ నిర్వా హకుడు వెంకటయ్య ఆయాలకు నెలకు రూ.12,093 వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ. 9వేలు చెల్లిస్తున్నాడన్నారు. అదేవిధంగా భారతి ప్రైవేట్ లిమిటెడ్ ఏజెన్సీ వారికి మెడికల్ కాలేజీకి అప్పగించిన 73 ఔట్సోర్సింగ్ పోస్టుల నియామకాలపై అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంజనేయులు, అశోక్, మన్యం, బలరాం, కురుమయ్య ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీచౌక్‌లో మరుగుదొడ్లు నిర్మించాలి

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఆంజనేయులు, కురుమన్న ,మన్యం వినతి పత్రం అందజేశారు.

మున్సిపల్ అధికారులపై చర్య తీసుకోండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 8 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్‌పై చర్య తీసుకోవాలంటూ సోమవారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనై జేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీటీ శ్యామ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఎనిమిది నెలల జీతాలు ఇవ్వాలంటే ప్రతి కార్మికుడు రూ.10 వేలు ఇవ్వాలని లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడంతో సంబంధిత మున్సిపల్ అధికారులకు రూ.లక్ష యాభై వేలు ఇచ్చినా వేతనాలు ఇవ్వకుండా మానసికంగా వేధిస్తూ వెట్టిచాకిరి చేయించుకుం టున్నా రన్నారు. ఆయన వెంట ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు సీ.విశ్వం బాబు తదితరులు ఉన్నారు.

ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్రమోహన్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 9.9 శాతం మంది వినికిడి లోపంతో బాధప డుతున్నారని వీరిలో 51.2 శాతం 60 ఏళ్ల వయస్సువారు ఉన్నారని, ఆ కుటుం బాలకు సైన్ లెర్నింగ్ సేవలను అందించడానికి ఏఎన్ఎంలు సిద్ధంగా ఉండాలన్నారు. నేటి నుండి ఈనెల 29 వరకు నిర్వహించిన కార్యక్రమాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ మం జుల, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండా శ్రీనివాస్, మహేశ్వర చారి నర్సింగరావు, జిల్లా డేటా మేనేజర్ వెంకట కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు

వరద బాధితులకు విరాళాల అందజేత

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరద బాధితుల సహాయం నిమిత్తం విద్యార్థులు వారి గ్రామాలలో సేకరించిన విరాళాలు 36,590 రూపాయలను సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ అంజయ్యకు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం భాగ్య వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విరాళాలు సేకరించిన కళాశాల విద్యార్థులకు విద్యాధికారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ డే కార్యక్రమం విజయవంతం

నవతెలంగాణ- వనపర్తి

దేశవ్యాప్తంగా కేంద్ర, 'రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం వనపర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో, పెట్రోల్ బంకు ముందు సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త బ్లాక్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 23న బ్లాక్ డే నిర్వహించారు. అందులో భాగంగా చేపట్టిన ఈ బ్లాక్‌డే కార్యక్రమంలో నాలుగు లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక స్వదేశీ ,విదేశీ గుత్త కంపెనీలకు అనుకూలమైన ధనవంతులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఇది కార్మిక వ్యతిరేక చర్య కాబట్టి ఇప్పటికే నాలుగు లేబర్‌కోడ్‌లు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలులోకి వచ్చాయన్నారు. కొన్ని రాష్ట్రాలు రూల్స్ కూడా రూపొందించి అమలు చేస్తున్నాయన్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సంఘం పెట్టుకునే హక్కు 1926 లో సాధించుకున్నామని అట్టి హక్కును రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. సమ్మె చేసే హక్కు అనేక పోరాటాల ఫలితంగా 15 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి పోయి హక్కు సాధించుకున్నా మన్నారు. నేడు ఈ చట్టాల వల్ల 60 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చి పది రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని, లేనిచో సమ్మె చట్ట విరుద్ధం అవుతుందని లేబర్ కోడ్ చెబుతుందన్నారు. కనీస వేతనాలు చట్టాన్ని రద్దుచేసి రోజు వేతనం రూ.178 ఉంటే సాధారణ కార్మికులకు సరిపోతుందని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని, ధరలు పెంచి వేతనాలు తగ్గించి కార్మికులను కట్టు బానిసలను చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు గోపాల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని, లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి, సూరి, గోవిందు, నాగన్న, దొర స్వామి, అడివన్న , వీరయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



నాలుగు లేబర్ కోడ్ ప్రతులను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఆత్మకూరులో..

ఆత్మకూర్: అమరచింత మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అంబేద్కర్ విగ్రహం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాగానే నాలుగు లేబర్ కోడ్‌లని అమలు చేయడానికి పూనుకున్నదన్నారు. కార్మికులందరికీ సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనాన్ని అమలు చేయకుండా దేశంలో కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ, కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందన్నారు. కార్మిక లోకం నరేంద్ర మోడీ విధానాలని, నాలుగు లేబర్ కోడ్లను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, సిఐటియు నాయకులు బుచ్చన్న, కే వెంకటేష్, ఆశిరెడ్డి, ప్రేమ్‌కుమార్, సునీల్, చిన్నా, కాకి శీనన్న, టి.వి. గోపి, రఘు, డి.కమలాకర్, అక్బర్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు కార్మిక వ్యతిరేక చట్టాల నాలుగు లేబర్ కోడ్ల పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు చేపట్టినా బీజేపీ ప్రభుత్వం లెక్కచేయలేదన్నారు. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయన్నారు. కొన్ని రాష్ట్రంలో అమల్లోకి తెస్తున్నారన్నారు. ప్రభుత్వ వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతన చట్టాలను అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, బాలకిష్టి, శాంతమ్మ, శారద, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, లక్ష్మయ్య, కురుమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు



పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల

నవతెలంగాణ- వనపర్తి

అత్యాచారం చేయడంతోపాటు, వేదింపులు, ఆత్మహత్యకు కారకులైన ముగ్గురు యువకులను కఠినంగా శిక్షించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్య క్షురాలు గద్వాల సాయిలీల డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురై, నిందితుల వేధింపులు భరించ లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న యువతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా భగత్‌సింగ్ నగర్ కాలనీలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన బాలిక ఐదు రోజుల కిందట పొలం దగ్గర పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన తల్లిదండ్రు లు అస్పత్రికి తరలించగా రెండు రోజుల తర్వాత స్పృహలోకి వచ్చిన బాధితురాలు తన చావుకు కారణం ముగ్గురు వ్యక్తులని, వారు పలుమార్లు అత్యాచారానికి ఒడిగటారని, అంతటితో ఆగకుండా నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని తల్లిదండ్రులకు వివరించిందన్నారు. బాలిక మూడు రోజులు ఆసత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. బాలిక మృతికి కారణమైన ముగ్గురు యువకులను కఠినంగా శిక్షించాలని, వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా, జిల్లా కమిటీ సభ్యులు సుగుణమ్మ, భాగ్య, బాలకిష్టమ్మ, గట్టమ్మ, ప్రసన్న, యాదమ్మ, నారమ్మ, పల్లవి, పావని, దివ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా సభ్యులు

యథేచ్ఛగా ఇసుక అక్రమరవాణా

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని కర్వెన గ్రామంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొందరు అక్రమార్కులు సమీపంలోని వాగుల నుంచి ఇసుకను తెచ్చి గ్రామంలో డంప్ చేసి అక్కడి నుంచి ఆత్మకూరు తదితర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. గ్రామంలో డంప్ చేసిన ఇసుకను సోమవారం ట్రాక్టర్ల ద్వారా ఆత్మకూరుకు తరలించినట్లు వారు తెలిపారు. అధికారులు స్పందించి గ్రామాల్లో దాడులు నిర్వహించి ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకొని ఇసుక అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామ శివారులోని ఊచెట్టు వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సిఐ శివకుమార్,ఎస్ఐ నరేందర్ సోమవారం తెలిపారు. పట్టుబడ్డ ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

అప్పులకు మిత్తి కడుతోంది: ఎమ్మెల్యే జీఎంఆర్

- లబ్ధిదారులకు చెక్కులు మంజూరు పత్రాలు అందజేత

నవతెలంగాణ- మదనాపురం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకే కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ.5వేల కోట్ల రూపాయలను మిత్తిగా కడుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనపురం మండల కేంద్రంలో సోమవారం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు, మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్ మంజూరు పత్రాలను మహిళలకు అందజేసి మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉంది కానీ పథకాల వల్ల బలపడ్డది నాయకులే అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్క పథకం ద్వారా అమలు చేస్తూ ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి,మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్,కురుమూర్తి దేవస్థాన మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సభ్యులు గోపిస్వామి,బిసి సెల్ మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న తెలంగాణ సాయుధ పోరాట నాటకం







నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలో దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ అనంతరం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చేపట్టిన శౌర్యయాత్ర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర నాయకులు టి.సాగర్, ఆర్.వెంకట్‌రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ హాజరై మాట్లాడారు. అనంతరం ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ సాయుధ పోరాటం నాటకం సబికులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం లబ్ధిదారుల రాస్తారోకో



ఆత్మకూరులో ధర్నా నిర్వహిస్తున్న ఆసరా పింఛన్ల లబ్ధిదారులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రతినెల 5వ తేదీలోగా ఆసరా పింఛన్లు ఇవ్వాలంటూ సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో లబ్ధిదారులు రాస్తారోకో చేపట్టారు. ప్రతినెల పింఛన్లు ఆలస్యంగా ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ శెట్టి, మోషే, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ అక్కడికి చేరుకొని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై నెల పింఛన్లు ఆగస్టు నెల చివర ఇచ్చారని, ఆగస్టు నెల పింఛను ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. పింఛన్లపైనే ఆధారపడ్డ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నెల 5వ తేదీల్లోగా పింఛన్ ఇవ్వకుంటే మండలంలోని ఆసరా పింఛన్‌దారులను సమీకరించి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరా పింఛన్ రూ.4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు రవి, వినేష్, రాములు, మణెమ్మ, ఆసరా పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిన్నంబావి నుంచి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు నడిపించండి

నవతెలంగాణ-వీపనగండ్ల

కొల్లాపూర్ నుండి చిన్నంబాయి, పెబ్బేరు మీదు గా వనపర్తి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని చిన్నంబావి సీపీఎం మండల కార్యదర్శి రాజేందర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రా నికి వృద్ధులు, వికలాం గులు, ప్రజలు, నిత్యం ప్రయాణించడం జరుగుతుం దన్నారు. కొల్లాపూర్ నుండి చిన్నంబావి, పెబ్బేరు వరకు మాత్రమే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు వనపర్తి వెళ్లాలంటే పెబ్బే ర్‌లో దిగి మళ్లీ వనపర్తి బస్సు ఎక్కాల్సి వస్తోందని దీంతో వృద్ధులు, వికలాంగు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నుంచి చిన్నంబావి, పెబ్బే రు మీదుగా వనపర్తి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంత ప్రజల కు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టి సారించి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రమదానం



గుంతలను పూడ్చుతున్న గ్రామ యువకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధన గిరిలో సోవవారం డీవైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో యువకులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు గోవర్ధనగిరి నుంచి వెలగొండ మధ్యలో ఆర్అండ్‌బీ రోడ్డుపై పడ్డ గుంతలను పూడ్చి వేశారు. ఈ సందర్భంగా అహ్మద్ భాషా, శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోయి గాయాల పాలౌతున్నారన్నారు. సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై పడ్డ గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేశామన్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి బీటీ వేసి గుంతలు పూడ్చాలని కోరారు.

కల్తీకి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-పెబ్బేరు

తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ సోమవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో పార్టీలకతీతంగా హిందువులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది భక్తుల ఆరాధ్య దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డుకు భక్తులు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. లడ్డూ తయారీలో కల్తీ నూనె వాడి అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లడ్డును అంవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో హోప్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హోప్ ఎన్జీఓ సిబ్బంది శేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ ముఖ్యంగా నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. రక్త మార్పిడి, సూదులు, సిరంజీలు, తల్లి నుంచి బిడ్డకు, అసంరక్షిత లైంగిక సంపర్కం ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫరూక్ హుస్సేన్, సత్యనారాయణ గౌడ్, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శేఖర్, కళావతి, పుష్పలత, ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

టీజీటీ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ (ఆంగ్లం) పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ టి.నరేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ, బీఈడీ, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు గంటల ప్రతిపాదికన పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తల్లీకూతుళ్లు మృతి

- తండ్రి, కొడుకుకు తీవ్రగాయాలు

నవతెలంగాణ- పెబ్బేరు

ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి ద్విచక్ర వాహనం డీసీఎంను ఢీ కొన్న ఘటనలో తల్లి కూతుర్లు అక్కడికక్కడే మృతి చెందగా తండ్రీ కొడుకులకు గాయాలైన ఘటన శ్రీరంగాపూర్ మండలంలోని పుల్లర్‌చర్ల రోడ్డులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని నాగరాల గ్రామానికి చెందిన గంధం బొక్కలయ్య, భార్య స్వాతి (20), కూతురు అశ్విత (4) కుమారుడు బన్నీ తో కలిసి ద్విచక్ర వాహనంపై శ్రీరంగాపూర్ వెళ్తుండగా ముందు వెళ్తున్న డీసీఎంను ఓవర్‌టేక్ చేయబోయాడు. దీంతో అదుపు తప్పి డీసీఎం వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో స్వాతి, అశ్విత అక్కడి కక్కడే మృతిచెందగా బొక్కలయ్య, బన్నికి తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి కొత్తకోట సీఐ చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

ఎస్‌జిఎఫ్ఐ డివిజన్ స్థాయి క్రీడలు ప్రారంభం



కొల్లాపూర్‌రూరల్ : కొల్లాపూర్ పట్టణ మినీ స్టేడియంలో కబడ్డీ ఆడిన మంత్రి జూపల్లి.కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియం లో సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు 68వ ఎస్‌జి ఎఫ్‌ఐ కొల్లాపూర్ డివిజన్ స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని సానుకూల దృక్పథం తో స్వీకరించాలన్నారు. అదేవిధంగా విద్యార్థిని,విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీలలో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాక్షించారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

నవతెలంగాణ-ఊరుకొండ

ద్విచక్ర వాహన చోదకులు రోడ్లపై ప్రయాణం కొనసాగించే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని రాచాల పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కాల్యా తండాకు యువ నాయకులు కాపులవత్ పవన్ నాయక్ ప్రశాంత్ నాయక్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తమ తల్లి పాత్లావత్ అనసూజ రెండవ వర్ధంతిని పురస్కరించుకుని తల్లి జ్ఞాపకార్థంగా పదిమందికి తమ వంతు సాయం అందించాలనే సంకల్పంతో ఆమె కుమారులు పాత్లావత్ పవన్ నాయక్ పాత్లావత్, ప్రశాంత్ నాయక్ ఊరుకొండ మండల కేంద్రంలో స్టేజి దగ్గర ద్విచక్ర వాహన చోదకులకు..వారి క్షేమం కోసం హెల్మెట్ ధరించి క్షేమంగా ఉండాలని హెల్మెట్లు పంపిణీ చేసీ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, గిరి నాయక్ మరియు ఎఎస్ఐ నర్సింలు మండలనాయకులు మేకల శ్రీనివాసులు, ఓర్సు ఆంజనేయులు, బాలునాయక్, లక్మారెడ్డి, సందీప్ కుమార్, మోతీలాల్ నాయక్, రాజు నాయక్, వెంకట్ రెడ్డి, రవి నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వం పునారలోచన చేయాలి

- తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉంచాలి
- నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

నవ తెలంగాణ కందనూలు

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడంతో పాటు దేశ స్వతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చురగొన్న దివంగత పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయం నుండి తొలగించడం బాధాకరమని ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీకి శ్రీరాములు పేరును ఉంచాలని నాగర్కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ నాయకుడు ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్, కోశాధికారి శివ జగదీశ్వర్ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్ , బిళ్ళ కంటే రవికుమార్, నాయకులు హరిబాబు కొండూరు గోవర్ధన్, రాధాకృష్ణ, గంధం ప్రసాద్, మిడిదొడ్డి శేఖర్, ఆకుతోట మధుమోహన్ దీవి నారాయణ, మధుమోహన్, మల్లేష్, వెంకటేశ్వర్లు, కిషన్, ఆంజనేయులు, సురేష్, రమణ, చిదంబరం, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పుష్కరానికి తెలంగాణ పీఆర్టియు కృషి

తిమ్మాజిపేట : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలంగాణ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రమోషన్లు బదిలీలు సిపిఎస్ రద్దు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. తాత్కాలికంగా పెండింగ్లో ఉన్న భాషా పండితుల సమస్యలను పరిష్కరించామన్నారు. విద్యకు చట్టం ప్రకారం 2010 ముందు ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు టెట్ నుండి నినాయింపు ఇప్పించడం జరిగిందన్నారు. అలాగే ఉమ్మడి సర్వీసు రూల్స్ విద్య సంవత్సరం చివర్లో అమల్లోకి వస్తాయన్నారు. ప్రతి వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై క్యాలెండర్ రూపకల్పన వస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు చూస్తున్నా సిపిఎస్ రద్దు డిసెంబర్ చివర్లో వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి జిహెచఎం సత్యనారాయణ శెట్టి అధ్యక్ష కార్యదర్శులు జైపాల్ రెడ్డి శేఖర్ ఉన్నారు.

జ్ఞాన వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గల శ్రీశివాంజనేయ స్వామి దేవాలయం దగ్గర మరియు అక్షర స్కూల్ లో విద్యార్థుల చేత మట్టి గణపయ్యను ప్రతిష్ఠించినందుకుగాను జ్ఞాన వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మాచారి సోమవారం నిర్వాహకులైన లిటిల్ బడ్స్ స్కూల్ కరస్పాండట్ రఘుపతి రెడ్డిని, రవికుమార్ రెడ్డి ని, అక్షర స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీనరసింహ (రైస్ మిల్ రాజు) ను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ప్రకృతికి మేలు చేసే పనులు ఎన్నో చేపట్టాలని భవిష్యత్తులో వీరిని చూసి చాలామంది మట్టి గణపయ్యలు ప్రతిష్ఠించి వాతావరణాన్ని కాపాడి ప్రజల మనుగడకు దోహదపడాలని ఆయన కొనియాడారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వాడడం వలన జల కాలుష్యంజరిగి జల జీవరాశుల మనుగడ తగ్గుతుందని, వాతావరణ కాలుష్యం జరిగి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జ్ఞాన వికాస భారతి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మాచారి, కన్వీనర్ గోపి రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జయ ప్రకాష్, తాలూకా అధ్యక్షులు వన రోజుల నరేంద్ర చారి, బిసి సంఘం తాలూకా అధ్యక్షుడు డాక్టర్ కురుమూర్తి, సురేందర్, మహేష్ చారి, మల్లేష్, మోహన్, నిరంజన్ ఆచారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరుకొండ మండలానికి నేడు ఎమ్మెల్యే రాక..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తన సొంత నిధులతో "షుఉ" పంపిణీ చేయడానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుమ్మగోని వెంకటయ్య గౌడ్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షులు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే గారి సొంత నిధులతో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 28 వేలమంది విద్యార్థులకు కానుకగా ఇస్తున్న అందజేస్తున్న షుఉ పంపిణీ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఊర్కొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్, జకినాలపల్లి బొమ్మరాశిపల్లి,, జగబోయినపల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఊర్కొండ మధ్యాహ్నం ఊర్కొండపేట, నర్సంపల్లి, గుండ్లగుంటపల్లి, రాచాలపల్లి, మాదారం, గుడిగానిపల్లి, రెవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటన ఉంటుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమానికి మండల కాంగ్రెస్ ముఖ్య నాయ కులు, సీనియర్ కాంగ్రెస్, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఓటర్ జాబితా సవరణ పూర్తి చేయాలి : తాహసీల్దార్

వెల్దండ : గ్రామస్థాయిలో బూతు లెవల్ అధికారులు ఓటర్ జాబితాలో తప్పులును వెంటనే పూర్తి చేయాలని వెల్దండ తాహసీల్దార్ కార్తీక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ ఓ సమావేశంలో తాహసీల్దార్ మాట్లాడుతూ.. బూతు లెవల్ అధికారులు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాను సక్రమంగా ప్రక్షాళన చేయా లన్నారు. డబల్ ఓటు పొందిన వారిని తీసివేయాలని , ఫోటో మార్పు దరఖా స్తులు తీసుకోవాలన్నారు. ఓటర్ కార్డులో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరి చేసేందుకు అధికారులు కృషిచేసి వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓ లు ఉన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ సమస్యల గురించి డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు..నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు మరియు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. 9959 226288 ఈ యొక్క ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

గ్రామకంఠం భూమికి రైతుబంధు నిలిపివేయాలని నక్ష బాట కబ్జాపై ఫిర్యాదు..

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో గ్రామ కంఠం భూమికి రైతుబంధును నిలిపివేయాలని , అలాగే నక్షబాట కబ్జాపై గ్రామస్తులు సోమవారం తాహసీల్దార్ కార్తీక్ , ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి , ఎస్సై కురుమూర్తి లకు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వమే పట్టా పొలాన్ని కొనుగోలు చేసి ప్లాట్ చేసి ప్రజలకు అందజేశారని అట్టి భూమి కి నేటికీ రైతుబంధు అందుతుందని ఆ రైతుబంధును వెంటనే నిలిపివేయాలని వినతిలో కోరారు. అలాగే గ్రామంలో కబ్జా గురైన లక్ష బాట నుండి దారి ఏర్పాటు చేయాలని వారు వినతిలో పేర్కొన్నారు. గ్రామంలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఉన్నాయని అధికారులు చొరవ చూపి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకముందే గ్రామ సమస్యల తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- పోలీస్ ప్రజావాణిలో 14 ఫిర్యాదులు

నవతెలంగాణ కందనూలు

వివిధ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 167 మంది నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చి అర్జీలు అందజేస్తారని తెలిపారు. వీటిని ఆయా విభాగాల అధికారులకు వెంటనే పంపి పరిష్కార మార్గాలు చూపాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.అధికారులు వీటిని పరిశీలించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదు ఆయా శాఖలకు పంపించి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ఆయాశాఖలో ఉన్నతాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు చంద్రశేఖర్, యూసఫ్ అలీ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





నాగర్ కర్నూల్‌రూరల్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 14 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1) భూ పంచాయతీ ఫిర్యాదులు-08. 2) సమస్యలకు న్యాయం కోసం-05. 3) భార్యాభర్తల పంచాయతి-01.ఫిర్యాదు దారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

అక్టోబర్ 5న బల్మూరు సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ - బల్మూరు



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఐదవ మండల మహాసభలు అక్టోబర్ 5న బల్మూరు మండల కేంద్రంలో జరగనున్నట్లు ఈ సభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ కోరారు.ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు శాఖ కార్యదర్శులు మండల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. గత ఏడాది నాల్గవ మహాసభలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన అనేక కార్యక్ర మాలను చర్చించడం జరిగిందని అన్నారు. గత మండల మహాసభల నుండి ఈ మహాసభల వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో అనేక సమస్యలపై ఆందోళన పోరాట కార్యక్ర మాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ నిరుపేదల ఇండ్లు లేని నిరుపేదల పక్షాన మండల వ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి అధికారులు ప్రజా నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాడేందుకు మండల మహాసభలను నిర్వహించు కోవడం జరుగుతుందని ఈ మహాసభలకు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొనాలని కోరారు. గత కార్యక్రమాలను సమీక్ష చేసుకొని భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకొని పార్టీ పటిష్టత కోసం ఎలాంటి కార్యచరణ రూపొందించుకోవాలి అనే అంశాలను ఈ మహాసభలో చర్చించుకోవలసిన అవసరం ఉందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఎర్రజెండాను మండలంలో ఎగిరేసేందుకు ఆందోళన ఉద్యమ పోరాటాలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించుకోవాల న్నారు. మహాసభ విజయ వంతానికి మండల స్థాయిలో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరి చేందుకు కార్యచరణ రూపొంది ంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి లాల్ మహమ్మద్, శాఖ కార్యదర్శి బాబర్, నాయకులు ఆంజనేయులు, భారీ మామ్, సాయిలు, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ డిపిఓ కి వినతి పత్రం ఇచ్చారు. మాట్లాడుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మ మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు ఇవ్వకపోవడంలో విఫలమైందని ఆయన అన్నారులి లిపెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను వెంటనే రిలీజ్ చేయాలి కనీసవేతనం 26వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ వెంకట్ రెడ్డి తిరుపతయ్య వెంకటస్వామి బాలస్వామి కృష్ణయ్య వెంకటయ్య మాసయ్య తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

ఊరుకొండ : విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని శ్రీ వెంకట బాల్ రామయ్య పాఠశాల కరస్పాం డెంట్ సామల బాల్ రాజు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ట్రస్మా సంస్థ వారు నిర్వహించిన వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. హైదరాబాద్ ముచింతల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని శ్రీ చిన జీయర్ స్వామి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్, నగదు బహుమతులను అందుకున్నారని పేర్కొన్నారు. మణికంఠ (తెలుగు వ్యాస రచన మొదటి - 6000/-), జశ్వంత్ రాయ్ (తెలుగు వ్యాస రచన ద్వితీయ బహుమతి - 3000 /-), రిత్విక (ఆంగ్లం వ్యాస రచన ద్వితీయ బహుమతి - 3000/-, వైష్ణవి (చిత్ర లేఖనం ద్వితీయ బహుమతి - 3000/-)విద్యార్థులు మరిన్ని ఉన్నతమైన విజయాలు సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు విద్యార్థులకు సూచిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రామ్, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..!

నాగర్ కర్నూల్ : కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపుమేరకు " సెప్టెంబర్ 23 - బ్లాక్ డే" సందర్భంగా బిజెపి ప్రభుత్వం అమలుపరుస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.కార్యక్రమంలో శిరీష, నాగమణి, బాలమణి, మన్నెమ్మ, జ్యోతి, సుల్తాన్, నిరంజన్, యాదగిరి, శేఖర్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు పూర్వ వీఆర్ఏలు వినతి

నవ తెలంగాణ వెల్దండ

గత ప్రభుత్వం హయంలో వీఆర్ఎల సర్దుబాటు లో భాగంగా 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వయసు గల టిఆర్ఎస్ కుటుంబాలకు న్యాయం చేయాలని తాహసీల్దార్ కార్తీక్‌కు పూర్వపు ఆర్ఏలు సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో దాదాపు ,2500 కుటుంబాలు ఉన్నాయని తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వినతి లో పేర్కొన్నారు. ఇప్పటికే 600 మంది రిటైర్మెంట్ అయ్యారని వినతి లో తెలిపారు. గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృష్టి కి తీసుక వెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ వీఆర్ఎ 2500 మంది స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

ఉపధ్యాయ వృత్తి గౌరవ పరమైనది

కందనూలు : ఆదివారం రాత్రి క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి అధ్యర్యంలో నాగర్ కర్నూల్ పట్టణం లోని హిమాలయ హెూటల్ నందు నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని క్లబ్ లో సభ్యులు గా ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ రాధాకృష్ణ లయన్స్ క్లబ్ లో సభ్యులైన ఉపాధ్యా యులు దర్శి రాజయ్య, వాస రాఘవేందర్, లగిశెట్టి కోదండ రాములు, రాచూరి వెంకటరాజు, పోల శ్రీనివాసులు, దొంతు శంకర్, ప్రేమ్ కుమార్ రెడ్డి, భాగ్య లక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి జోన్ చైర్మన్ శివ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధా రెడ్డి, ముఖ్య అతిధి రాధా కృష్ణ తో పాటు రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను,కార్యదర్శి వాస లక్ష్మి, కోశాధికారి నాగరాణి,క్లబ్ మాజీ అధ్యక్షులు హకీమ్ విశ్వ ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి,దొడ్ల రాజవర్ధన్ రెడ్డి,లక్ష్మి నరసింహ గౌడు,రామకృష్ణారెడ్డి,అమరేందర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి, సురేష్ కుమార్, శైలజ,లక్ష్మిస్వరూప, సృజన లు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలను జయప్రదం చేయండి

తెలకపల్లి : మండల కేంద్రంలో ఈనెల24 న జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాల సందర్భంగా స్వేరోస్ మరియు విస్డం లో ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్, మబ్బు రాము తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షులుగా జైపాల్ రెడ్డి


నవతెలంగాణ - తిమ్మాజిపేట



పిఆర్టియు తెలంగాణ మండల అధ్యక్షులుగా జైపాల్ రెడ్డి ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిధులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. తిమ్మాజిపేట మండల అధ్యక్షుడిగా కొల్లి జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పానుగంటి శేఖర్ ను మండల ఉపాధాయుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మినారాయణ సాయి రెడ్డి రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు భూపతి సింగ్ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం అధ్యక్షులు యుగందర్ రెడ్డి అమర్ సింహరెడ్డి నందకిషోర్ జిహెచ్ఎం సత్యనారాయణ శెట్టి, శివరాం గౌడ్, శ్రీలత, హరిక, అర్చన, అరుణ తదితరులు పాల్గోన్నారు.

వర్షాలకు కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ - ఊరుకొండ



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఊరుకొండ మండల పరిధిలోని జకినాల పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ జిలేఖ బేగం కు చెందిన మట్టిమిద్దె ఇల్లు సోమవారం సాయంత్రం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని కుటుంబీకులు, ఇరుగుపొరుగువారు అభిప్రాయం వ్యక్తం చేశారు. జిలేఖ బేగానికి ఇద్దరు కుమారులు సంతానం కాగా.... గతేడాది చిన్న కుమారుడు ఖాజా పాష(30) అనారోగ్యంతో మృతి చెందాడు. పుత్రశోకంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెకు నేడు ఇల్లు సైతం కూలడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున అన్నిరకాలుగా ఆదుకోవాలని బాధితురాలు వేడుకున్నారు.

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

తిమ్మాజిపేట : తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన డప్పు కళాకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ వద్దకు సోమవారం పలు గ్రామాలకు చెందిన డబ్బు కళాకారులు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. తమకు నెలకు 8000 జీవన భృతి చెల్లించాలని 50 ఏళ్ల పైబడిన డప్పు కళాకారులకు 3000 ఆసరా పింఛన్ ఇవ్వాలన్నారు. ప్రతి కళాకారునికి ఇందిరమ్మ ఇండ్లు పిల్లలకు ప్రభుత్వమే విద్యా వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డప్పు కళాకారులందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇప్పించి జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీలలో చాటింపు వేసే కళాకారులకు ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం కళాకారులు డప్పు సప్పుడు చేస్తూ ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వెళ్లి తహసిల్దార్ రామకృష్ణయ్యకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్ నాయకులు కొత్త వెంకటేష్ కళాకారులకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు రామస్వామి, రాజు, మనోహర్, శంకర్, నర్సింలు, ఉన్నారు.

ఆగి ఉన్న లారీ నుండి మద్యం చోరీ

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో వున్నా ఐఎంఎఫ్ఎల్ డిపోకు కు వచ్చిన మద్యం లారీ నుండి ఆదివారం అర్ధరాత్రి మద్యం చోరికి గురైంది. అర్ధ రాత్రి సమయంలో వచ్చిన దొంగలు ఐఎంఎఫ్ఎల్ డిపో ముందర పార్కింగ్ లో ఆగి ఉన్న లారీ నెంబర్ ఏపీ 28వై 4509 లో ఉన్న మద్యం ఓసి ఫుల్ బాటిల్ దాదాపు 16 కాటన్లను చోరి చేశారు. సుమారు చోరికి గురైన మద్యం విలువ దాదాపు రూ. ఒక లక్ష 15 వేల 200 రూపాయలు ఉంటుందని సదరు లారీ డ్రైవర్ తెలిపారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో లారీ డ్రైవర్ ఫిర్యాదు చేశారు. మద్యం గోదాం ముందర ఆగి ఉన్న లారీల నుండి తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని పోలీసులు పెట్రోలింగ్ చేయాలని లారీ డ్రైవర్లు కోరారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో తిరిగితే కేసులు నమోదు చేస్తాం అచ్చంపేట: సీఐ రవీందర్



అచ్చంపేట : నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్డు మీద తిరిగితే కేసులు నమో చేస్తామని వాహనదారులను అచ్చంపేట సీఐ రవీందర్ సోమవారం నవతెలంగాణతో సిఐ మాట్లాడారు. నియోజకవర్గంలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్స్, ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి సంబంధించిన యజమానులు వాహనదారులు నెంబర్ ప్లేట్ లను ఏర్పాటు చేసుకోవాలని. లేకపోతే పట్టుపడినప్పుడు ఇలాంటి రేకమండేషన్స్ వచ్చిన పట్టించుకోకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అచ్చంపేట సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా నిఘా తో తనిఖీలు పెంచుతున్నామన్నారు.

కేజీబీవీల బోధన సిబ్బంది ఎంపికలో అభ్యంతరాలుంటే తెలపండి: డీఈఓ



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని భర్తీ చేసేం దుకు గత సంవత్సరం మెరిట్ జాబితా నుంచి 1:3 నిష్పత్తి ప్రకారం పిలిచి ఇటీవల నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఖాళీగా ఉన్న ఆయా సబ్జెక్టుల వారీగా 1:1 నిష్పత్తి ప్రకారం ఎంపిక చేసి వెబ్సైట్ %https:// deonagarkurnool. weebly. com నందు ఉంచడం జరిగిందని ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే 24వ తేదీ 12 గంటలకు నాగర్ కర్నూల్ కర్నూలు డి ఈ ఓ కార్యాలయం యందు తెలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి అయిన గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు.

సంక్షేమ భవన్ కు బయల్దేరిన కేవీపీఎస్ నాయకులు

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం తోపాటు కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ నుండి కెవిపిఎస్ నాయకులు సంక్షేమ భవన్ కు బయలుదేరిన కేవీపీఎస్ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు, జిల్లా కమిటీ సభ్యులందరూ సోమవారంహైదరాబాద్ సంక్షేమ భవన్ ముందు ధర్నాకు బయలుదేరారు. 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు సరిపడ భోజనం పెట్టడంలేదని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమల సత్యనారాయణ,శివరాం, వెంకటయ్య కురుమయ్య. రాములు, కృష్ణా ,చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

లడ్డు ప్రసాదం కల్తీకి పాల్పడిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ వెల్దండ

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ కి పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలి వెల్దండ ఎస్ఐ కురుమూర్తి , తహసీల్దార్ కార్తీక్ లకు కురిమిద్ద యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుడి ప్రసాదంలో కల్తీ అనే విషయాన్ని గుర్తించి కరకులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి , శ్రీధర్ , విష్ణు , రమేష్ , రామకృష్ణ , గేల్వయ్య , పాండు చారి , దశరథం , పాండు , వెంకటేష్ , శ్రీనివాస్ రెడ్డి , మాస్ రెడ్డి , దేవేందర్ రెడ్డి , ఆనంద్, అనిల్ కుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వంగూరు : వంగూరు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది మరియు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది సూపర్వైజర్ రోజమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ రోజులుగా నిలువ ఉన్న నీటిని ఉంచుకోరాదని ప్రతి శుక్రవారం నిల్వ ఉన్న నీటిని పార దోలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేషక్, ఏ ఎన్ ఎం భాగ్యలక్ష్మి మరియు ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

వంగూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరులో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. ప్రభు త్వ ఆసుపత్రిలోనే జరగాలని ప్రసవానంతరం తల్లీబిడ్డల ఆరోగ్యము గురించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ శృతి పేర్కొన్నారు. ప్రతీ సోమవారం మన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వంగూరులో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్ శైలజ మరియు ఆశా కార్యకర్త సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

గ్రీవెన్స్ డే కు తొమ్మిది ఫిర్యాదులు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి 9 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 09 మంది అర్జీదారులతో నేరుగా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని సూచించారు.

సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 34 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టరేట్ ఏవో ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డీపీఓ కృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం : సీఐటీయూ

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ - నారాయణపేట

నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేఖంగా పోరాడుదాం.. కార్మిక చట్టాలను రక్షించుకుందాం అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్న దానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 23న(సోమవారం) బ్లాక్ డే కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయి. అందులో భాగంగా సీఐటీయూ, ఐఎఫ్ టీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలా ఆధ్వర్యంలో నారా యణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2019లో వేతనాలకోడ్‌ను 2020లో ఐఆర్ కోడ్ ను ఓఎస్ హెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందన్నారు. అంతకుముందు కార్మికులకు ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ విదేశీ, స్వదేశీ పెట్టుబడుదారులకు, యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను కట్టబెట్టే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. తద్వారా కార్మిక వర్గానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు జరపకుండా యాజమాన్యాల కొమ్ముగాస్తు గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లను రద్దు చేయలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు జరిగిన సమరశీల ఉద్యమాలు జరిగినా.. బీజేపీ ప్రభుత్వం మాత్రం కార్మికుల పోరాటాలను లెక్కచేయకుండా కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి నిశ్చయించుకుందని విమర్శించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లను అమలు చేసేందుకు రూల్స్ తీసుకొచ్చిందని , కొన్ని రాష్ట్రాల్లో అమలు చేయడం కోసం ప్రయత్నం కొనసాగుతుందని



అన్నారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం రైతాంగం వ్యతిరేకిస్తూ 2024 సెప్టెంబర్ 23న బ్లాక్ డే పాటించాలని కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయించాయని, అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రాము, భీమేష్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప , కార్మికులు తపాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక స్కీంలను ..
ప్రైవేటుకు అప్పచెప్పడం విరమించుకోవాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప
- హైదరాబాద్‌కు బయలుదేరిన కార్మికులు



నవ తెలంగాణ - ఊట్కూర్

భవన నిర్మాణ కార్మిక స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం విరమించుకోవాల ప్రగతి శీల భవనం నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కో టి చెన్నప్ప అన్నారు. అవునా నిర్మాణం కార్మిక స్కీం లపై ప్రవేశపెట్టిన ఓపెన్ టెండర్ సిస్టంను రద్దు చేయాలని కోరుతూ సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేక వాహనాలలో మండలం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం బోర్డు కార్యాలయ ఎదుట జరిగే ధర్నాకు కార్మికు సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు.. ఊట్కూర్ మండలం నుంచి ఉట్కూర్ , పులి మామిడి, అవుస లోని పల్లి , ఓబులాపూర్,పగిడిమారి వివిధ గ్రామాల నుంచి కార్మికులు చలో హైదరాబాదుకు వాహనాల్లో తరలి వెళ్లడం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అందించే సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్ ఇతర సౌకర్యాలని నేరుగా కార్మికులకు కోల్డ్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ రూపంలో అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నాన్ని, జీవోలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు . ఎప్పటిలాగే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని పథకాలాన్ని యధా విధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు బయలుదేరిన వారిలో మండల ఉపాధ్యక్షులు తిమ్మయ్య,, ఉట్కూర్ భవన నిర్మాణ సంఘం నాయకులు లొడ్డ నారాయణ, కిష్టయ్య, రాజు వెంకటేష్ తాపీ మేస్త్రీలు ఎలక్ట్రిషన్లు ప్లంబర్లు పెయింటర్స్ కార్పెంటర్స్ హెల్పర్స్ తదితర కార్మికులు ఉన్నారు.

అభిరామి రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యత్వ నమోదు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బీ. యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ సెక్టర్ స్కీం లో భాగంగా నాబార్డ్ సంస్థ వారి సహకారంతో సుస్థిర వ్యవసాయ కేంద్రం వారి నిర్వహణలో భాగంగా నారాయణపేట మండలంలోని కోటకొండ, అభంగాపూర్, తిరుమలపూర్, బండగొండ గ్రామాల రైతులతో అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం కోటకొండ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘంలో సభ్యత్వం పొందుటకు ఒక వ్యక్తి పది షేర్ల నుంచి 20 షేర్ల వరకు కట్టి సభ్యత్వం పొందవచ్చు (ఒక సేరు వంద రూపాయలు) సభ్యత్వం పొందిన వారి వివరాలను నాబార్డ్ సంస్థ వారికి పంపిస్తే ఒక రైతు ఎంత అయితే షేర్ రూపాయలు కట్టి సభ్యత్వం పొందుతాడో సమానమైన రూపాయలు సంఘం అకౌంట్‌కు నాబార్డు సంస్థ జమ చేస్తుందని, ఈ రకంగా అభిరామి సంస్థ రూ.15 లక్షల రూపాయలను సభ్యుల ద్వారా సంస్థ ఖాతాలో జమ చేస్తే అదే మొత్తంలో 15 లక్షల రూపాయలను గ్రాంటు రూపంలో నాబార్డ్ సంస్థ అభిరామి సంస్థ ఖాతాలో జమ చేస్తుంది. ఈ మొత్తం రూపాయలతో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరసమైన ధరలకు అందించడంతో పాటు వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, రైస్ మిల్, దాల్ మిల్ తదితర నిర్వహణలు చేస్తూ సంస్థకు లాభాలు చేకూర్చి సంస్థలో ఉన్న ప్రతి సభ్యునికి (ప్రతిషేరుదారునికి) వచ్చిన లాభాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. రైతులు పండించిన పంటలను తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి రాబట్టుటకు సంస్థ ప్రయత్నిస్తూ దిగుబడి అయిన రైతు పంటలకు గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా మార్కెట్ సౌకర్యాన్ని సంస్థ కల్పించుటకు ప్రయత్నిస్తుందని అన్నారు. రైతులు సంఘంలో సభ్యత్వం పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు హాజీ మలన్, నీలి కాశన్న, కుమ్మరి తాయప్ప, నీలి వెంకటయ్య, దస్తప్ప, దామోదర్, రఫీ, అబ్దుల్ రెహమాన్, సుకూర్, మిట్టే కాశీనాథ్, అభిరామి రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈవో వెంకటయ్య అకౌంటెంట్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షంతో పత్తి పంట నష్టం

నవ తెలంగాణ - ఊట్కూర్

గతంలో కురిసిన వర్షానికి ప్రస్తుతం కురిసిన వర్షానికి పత్తి పంటకు నష్టం అవుతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కష్టపడి పంటలు సాగు చేసి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురుస్తున్నడంతో పత్తి పంటకు నష్టం వాటిలుతుందని మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో పంట చేతికి వచ్చే సమయంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి పంట అంతా నష్టంకు గురైపోతుందని మరోపక్క కాయలు పత్తి మొక్క ఎర్రబడడంతోందని దీంతో వేలాది రూపాయల నష్టం వాలుతుందని రైతన్నలు పేర్కొంటున్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్ కు చెందిన గోవిందు అనే రైతు పొలంలో రెండు ఎకరాలు పత్తి సాగు చేశాడు, చంద్రపురం రవి కుమార్ కు చెందిన మూడున్నర ఎకరాలు పత్తి ఇంకా కొన్ని రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న వర్షానికి నష్టానికి గురైపోతుందని సోమవారం నవ తెలంగాణతో పేర్కొన్నారు. మండలంలో చాలా గ్రామాల్లో చేతికి వచ్చే పత్తి పంట నష్టాల్ని గురవుతుందని దీనితో సాగులో తగ్గిపోతుందని రైతులు పేర్కొంటున్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు. మండలంలో సోమవారం 21.4 మీ.మీ వర్షపాతం నమోదయింది

పత్తి పంటను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఊట్కూర్ గ్రామానికి చెందిన గోవిందు పొలంలో వేసిన పత్తి పంట అలాగే పొలంలో తాను సొంతం చేసిన పత్తి పొలం మూడున్నర ఎకరాలు తో పాటు చుట్టుపక్కల దాదాపు 20 ఎకరాలు పత్తి పంట పొలాలకు కాంగ్రెస్ నాయకులు చందాపురం రవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తితోపాటు వివిధ పంటల సాగు చేసి వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - మరికల్

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. సోమవారం మరికల్ మండలంలోని మణికంఠ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, ప్రతి రోజు గేమ్స్ ఆడాలని, తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. చాలామంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే నారాయణపేట షీటీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుందని అన్నారు. అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, లెక్చరర్స్ ఆంజనేయులు, తక్కి బాబా, అనిత, స్వప్న, ఈదన్న, అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బాలికల భవిష్యత్‌కు వెలుగులు అందించడం అందిరి బాధ్యత

- పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌ఐలు



జోగులాంబ గద్వాలలో..

తెలంగాణ - జోగులాంబ గద్వాల

బాలికల బంగారు భవిష్యత్తు కు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు అన్నారు. సోమవారం ఎస్పీ టీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు .. జిల్లా వ్యాప్తంగా అయ పోలీస్ స్టేషన్ ల పరిదిలో పాఠశాలలు, కళాశాలలో, గ్రామాల్లో పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై పోలీసు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలికల మంచి భవిష్యత్‌కు వెలుగులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని, వారు ఎలాంటి వేధింపులకు నిరాదరణకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుంచి బయట పడాలని అన్నారు. బాలికల పై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు అష్కారం ఉందో.. అలాంటి నిందితుల పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తు లో వచ్చే జాబ్స్ కోల్పోవడం,స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఒక పాఠశాల/ కళాశాల, ఒక గ్రామాన్ని ఎంపి క చేసుకొని విద్యార్థులకు , తల్లిదండ్రులకు పిల్లల పై జరిగే లైంగిక నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని, శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చెయ్యాలని అన్నారు. బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తులో వారు ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హతలు కోల్పోతారని, అలగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి పై చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, రోజు వారీగా వారు కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్తున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు.. వారు ఎలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారనే విషయాలు గమనించాలని, అవసరం మేరకు మంచి పనులకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొద్దని, చెడు వ్యసనాలకు అలవాటు అయి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. బాలికలు లేదా మహిళలు వేధింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షీ టీం నం 8712670312లేదా డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా లో బాలికలు, మహిళల పై జరిగే నేరాల పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అయ కేసులలో నిందితులుగా ఉన్నా వారికి తప్పకుండా శిక్షలు పడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సైలు, ఆయా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లు, పాఠశాలల విద్యార్థులు, గ్రామాల ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిదిలో నిర్వహించిన సదస్సుల పాఠశాల/ కళాశాల గ్రామం హరిహర జూనియర్ కళాశాల ఐజ (డీ.ఎస్పి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు).

నీటి మునక భూములు దళితులకు పంచాలి

- వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవతెలంగాణ - అలంపూర్

శ్రీశైల నీటి మునకు భూములను భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. సోమవారం అల్లంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరం గ్రామంలో దళిత కుటుంబాలకు ఇండ్లు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టివాలని, ఇండ్ల స్థలాల సమస్య చాలా తీవ్రంగా ఉందని, కట్టుకోవడానికి ఇంటి స్థలం లేక ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. శ్రీశైలం నీటి మునక భూములను భీమవరం గ్రామంలో భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పట్టాలు ఇచ్చి, భూ పంపిణీ చేయాలనిడిమాండ్ చేశారు. సాగు భూమి లేక దళితులు వలసలు పోతున్నారని, గతంలో శ్రీశైలం నీటిమనుక భూములకు నష్ట పరిహారం పొందిన వారే ఇతరులకు నీటిమనుక భూములు అమ్మడం, కౌలుకు ఇవ్వడం చేస్తున్నారని, శ్రీశైల నీటిమనుక భూములు కర్నూలు, నందికొట్కూరు ఇతర ప్రాంతాలకు చెందిన వారు వందల ఎకరాలు సాగు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి చెందిన భూములను యదేచ్ఛగా పైరవీకారులు అమ్మడం, కొనడం చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూమిలేని ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో దళితులను సమీకరించి భూములు ఆక్రమిస్తామని హెచ్చరించారు.

సమస్యల వలయంలో ..
మరికల్ వారాంతపు సంత

నవ తెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే వారాంతపు సంత సమస్యల వలయంలో ఉన్నది. మరికల్ బస్టాండ్ ఎదురుగా సర్వే నెంబర్ 1లో గత కొన్ని సంవత్సరాల కిందట అప్పటి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదగా మరికల్ మార్కెట్ యార్డ్ కోసం ప్రారంభోత్సవం చేశారు. ఇంతవరకు మార్కెట్ యార్డ్ నిర్మించబడలేదు. వానకాలం వస్తే మరికల్ సంత బురద మయంగా, చిత్తడి చిత్తడీగా ఉండడంతో అటు అమ్మకం దారులు, కొనుగోలుదారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్న పరిస్థితి. ఇప్పటికైనా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి మరికల్ కోర్టు పరిధిలో ఉన్న స్థలాన్ని వదిలేసి ప్లాట్ ఫామ్ నిర్మించాలని పట్టణ ప్రజలు వినియోగదారులు, అమ్మకదారులు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్

నవ తెలంగాణ - అలంపూర్

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం అలంపూర్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ మాట్లాడుతూ మన పట్టణంలో మొక్కలను విరివిగా నాటాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుకోవడానికి, స్వచ్ఛమైన గాలి రావడానికి, మొక్కలే జీవనాధారం అని అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అంటే వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మద్దిలేటి, వెంకట రాముడు, రామకృష్ణ, రామకృష్ణ, షేక్షావలి, రహిమాతుళ్ళ, ఆంజనేయులు, రామచంద్రుడు, శానిటరీ ఇన్స్ పెక్టర్ సామెలు, మున్సిపల్ సిబ్బంది హరి ప్రసాద్, జయరాముడు, లక్ష్మన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్న చర్ల గ్రామంలో మద్దని చిన్నసాయిలు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డీ.బాల స్వామి, గ్రామ,యువ నాయకులు శ్రీధర్ రెడ్డి , బాలింగ చారీ , మాజీ వార్డ్ మెం బెర్ బయ్య రాములు, జంగం పెద్ద రాజు,నాగేంద్రం, సుద ర్శన్ వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థీవదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుం బసభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని చెన్నపురావుపల్లి గ్రామంలో ఇటీవల అనేక కారణాలతో మృతి చెందిన పుట్ట మచ్చన్న, షర్య మోని ఉషన్న,చెంది గాలెన్న కుటుంబాలకు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెందు వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంసభ్యులు పాల్గొన్నారు.



5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com



నీటిపారుదలశాఖ మంత్రిని కలిసిన..
కర్ణాటక మంత్రి , గద్వాల ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కర్ణాటక రాష్ట్ర మంత్రి బోస్‌రాజ్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నీటిపారుదల శాఖ మంత్రి తో కర్ణాటక మంత్రి గద్వాల ఎమ్మెల్యే అంతరాష్ట్ర ప్రాజెక్టుపై చర్చించారు. గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టును అంతరాష్ట్ర ప్రాజెక్టుగా మార్చే విధంగా దూరదృష్టితో ఆలోచించి భవిష్యత్తులో సాగు, తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని కర్ణాటక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు రైతులకు భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా ఉండే విధంగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. గద్వాల ప్రాంతంలో ప్రజలకు వేసవి కాలంలో కూడా రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా చూసే విధంగా ముందు చూపుతో ఆలోచించి తెలంగాణ కర్ణాటక రాష్ట్రం ప్రజల మేలు కోసం రాష్ట్రమంత్రి నీటిపారుదల అధికారులతో కలిసి చర్చించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కూడా కర్ణాటక మంత్రివర్యులు, గద్వాల ఎమ్మెల్యే మర్యాదపూర్వ కలిసి ప్రాజెక్టు సంబంధించిన విషయాలను చర్చించి త్వరగా సీఎందృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి త్వరలోనే గద్వాలలో ప్రాజెక్టు నిర్మాణం పనులను సందర్శించడానికి వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ సర్పంచులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, వాసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులపై..
నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.నర్మద, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారెన్న



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అమ్మాయి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. సోమవారం ఏఐడీడబ్ల్యూ మహిళ సంఘం , కేవీపీఎస్ జిల్లా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కే.టీ.దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన కర్రెప్ప, లక్ష్మమ్మల కుమార్తె ఇందిరా పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల తర్వాత స్పృహ లోకి వచ్చి తన చావుకు కారణం అయినా విషయాలను తల్లి తండ్రికి చెప్పి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. అమ్మాయి ఆత్మహత్యకు గల కారణం ముగ్గురు యువకులు లైంగికంగా దాడిచేసి అఘాయిత్యానికి పాల్పడ్డారని కుటుంబసభ్యులు తల్లి,తండ్రులకు తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ముగ్గురు యువకులు అమ్మాయి వెంటపడి పొలం దగ్గర లైంగికంగా దాడి చేయడమే గాక బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో వరుసగా విద్యార్థులు, మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని అన్నారు.వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. నడిగడ్డ ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన మహిళలపై గ్రామస్థాయి నుంచి పట్టణం వరకు విపరీతంగా లైంగిక దాడులకు జరుగుతున్నాయని వీటిని అరికట్టాల్సింది పోయి కొంతమంది పెద్దల సహకారంతో కుటుంబ సభ్యులను నయానో భయానో రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్రమైన విచారణ చేసి లైంగిక దాడులకు పాల్పడుతున్నటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులో నడిగడ్డ ప్రాంతంలో మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారెప్ప , మండల అధ్యక్షులు కర్రెప్ప , వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిపై ..
చర్యలు తీసుకోవాలి

- జిల్లా చైర్మన్ గొంగల్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



కల్తీకల్లు, అల్ప్రాజోలం సీహెచ్ , గంజాయి లాంటి నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలో ఆయా గ్రామాలలో అక్రమంగా కల్తీ కల్లు, అల్ప్రాజోలం సీహెచ్, గంజాయి లాంటి మత్తు పదార్థాలను యదేచ్ఛగా గ్రామాలలో విక్రయిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ గణపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యదేచ్ఛగా గ్రామాలలో కల్తీ కల్లు విక్రయించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, కల్తీ కల్లుకు బానిసలైన వారు పిచ్చిగా ప్రవర్తిస్తున్నారని, ఈ కల్తీకల్లు నిర్వహిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించి తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అల్ప్రాజోలం, సీహెచ్ లను కల్లులో కలిపి విక్రయిస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వాటిని వెంటనే ఆపేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో యదేచ్ఛగా గంజాయికి బానిసలై అనేక అసాంఘిక కార్యక్రమాలకు యువత పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై తనిఖీలు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో వరుసగా లైంగిక వేధింపుల కేసులు నమోదవుతున్నాయని, ఇలాగే వదిలేస్తేయువత దుర్మార్గంగా ప్రవర్తించే అవకాశం ఉందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్న దని అన్నారు. దీనిపై త్వరలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దృష్టికి తీసుకెళ్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నడిగడ్డ కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్, వామన్ పల్లి రంగస్వామి, వెంకట్ రా ములు, వెంకటేష్, రోషన్న, ఆశన్నఅమ్రేష్, ఎల్లేష్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐలకు ఘన సన్మానం

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సోమవారం నూతన ఎస్సై నందీకర్‌ను కలిశారు. మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ యాకోబు, ఇద్దరు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు ఎస్ఐకి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అలాగే కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే భగవంత్ ఆధ్వర్యంలో ఎస్సైకి పూలబొకేను అందజేసి శాలువాతో సన్మానించారు. అలాగే కుర్తిరావుల చెరువు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, శేషంపల్లి గ్రామానికి చెందిన నర్సిములు, నాగర్‌దొడ్డి గ్రామ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవరన్న , తాటికుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి నూతన ఎస్సై నందీకర్‌ను సన్మానించారు. అలాగే గద్వాల పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కళ్యాణ్ రావుని మల్దకల్ మండల మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మల్లెందొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కుర్తిరావుల చెరువు నరసింహా రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సవారన్న, నాగర్ దొడ్డి గ్రామ మాజీ ఎంపీటీసీ మహేష్, పెద్దొడ్డి రాజారెడ్డి కలిసి శాలువాతో సన్మానించి పూలబొకే అందజేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు శ్రీనివాసరావు, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను..
సంఘటితంగా ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా ముందు బ్లాక్ డే పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 లో వేతనాలు కోడ్ ను 2020 లో ఐ ఆర్ కోడ్ ఒయస్ యెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిందనీ అన్నారు. అంతకుముందున్న 29 చట్టాలను రద్దు చేసి వాటీ స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడి దారులకు కట్ట బెట్టిందని విమర్శించారు చట్టాలు చేస్తున్న సందర్భంగా పార్లమెంట్లో కనీసం చర్చ కూడా జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ బిల్లులను ఆమోదించుకుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ రెండుసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు అనేక సమరశీల పోరాటాలు జరిగినప్పటికీ ప్రభుత్వ నిరంకుశంగా వ్యవహరించి ముందుకెళ్తున్నదని విమర్శించారు. దేశభక్తి గురించి నీతులు వల్లించే బీజేపీ పాలకులు స్వదేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు కట్టు బానిసలుగా మార్చే ఈ విధానాలను ఎందుకు అనుసరిస్తున్నారని ప్రశ్నించారు దశాబ్దాలుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా.. కనీస వేతనాలు అమలు చేయకుండా .. అదనపు పనిభారారాలను మోపుతూ ఉత్పత్తికి మూలమైన కార్మికులకు సంపాదన దక్కనీయకుండా చేస్తున్న నిరంకుశ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని అన్నారు. కార్మిక వర్గానికి ఈ ద్రోహం చేసే ఈ నాలుగు లేబర్ కోడ్ లను దేశమంతా వ్యతిరేకించినప్పటికీ అనేక రాష్ట్రాలలో ఈ కోడ్‌లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడుతున్నాయని, కొన్ని రాష్ట్రాల్లో అమలులోకి సైతం తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ హక్కులకు ఉరితాళ్లుగా మారిన ఈ కార్మిక చట్టాల సవరణలను నిరసిస్తూ దేశంలో ఉన్న కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటిస్తేనే తమ హక్కులను సాధించుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ నాయకులు మజ్జిగ ఆంజనేయులు నరేష్ వెంకట రాజా ఎల్లప్ప బాలరాజు రామంజి కృష్ణ బాబన్న విరేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.



సమాన పనికి సమాన వేతనాలివ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ధరూర్



సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు.. సోమవారం ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో బ్లాక్ డే పాటి ంచి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇచ్చేంతవరకు సీఐటీయూ పోరాడుతుందని అన్నారు. రంగం ఏదైనా కార్మిక వర్గం ఉత్పత్తిలో క్రియాశీలకమౌతూ దేశాభి వృద్ధికి పాటుపడుతున్నదని, కానీ కార్మికుల జీవన ప్రమాణాలు మాత్రం నాటినాటికీ దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించకపోగా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మిక వర్గానికి పని గంటల పెంపు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మిక హక్కుల కుదింపు, ఆరోగ్యం, సంక్షేమం, ప్రాథమిక హక్కులకు భంగం సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు వేతనాల కోసం యాజమాన్యాలతో బేరామాడే హక్కు వంటి ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏడు దశాబ్దాలుగా కార్మికులు కష్టపడి సృష్టించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి దేశ ఆర్థిక పునాథులనే దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వల్ల ప్రజాధనానికి భద్రత ఉంటుందని ప్రైవేట్ రంగంలో దోపిడీ పెరిగి ప్రజాధనానికి విలువే లేకుండా పోతుందని అన్నారు. కార్మిక వర్గం ఐక్యతతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మేకల నరసింహులు, తిమ్మప్ప , గోవిందు , కృష్ణ , అంజి , ప్రవీణ్ , ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చాలని..
పాఠశాలకు తాళం వేసి విద్యార్థులు నిరసన

నవతెలంగాణ - గట్టు



ప్రభుత్వాలు మారిన ఉపాధ్యాయుల కొరత మాత్రం గట్టు మండలంలో తీరడం లేదని.. సోమవారం మండలంలోని ఆరగిద్ద గ్రామంలో విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి నిరాశన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో 380 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, గతంలో ఇదే పాఠశాలలో బదిలీ కాకముందు ఆరు మంది ఉపాధ్యాయులతో కొనసాగేదని, కానీ ఇప్పుడు బదిలీ కావడంతో నలుగురు ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు బదిలీపై వెళ్లారని తెలిపారు. ఆస్థానంలో ఉపాధ్యాయులు ఎవరూ రాకపోవడంతో విద్యా ర్థులకు బోధించేవారు కరువయ్యారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేని పాఠశాలకు రోజు వచ్చి రోజు కూర్చొని మధ్యాహ్నం భోజనం చేసి ఇంటికి వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్య తీరకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పీడీఎస్‌యూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి పాఠశాల ఎదుట ధర్నాకు దిగినట్లు తెలిపారు. దాదాపు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం భాషా మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ఉన్న పాఠశాలలు కూడా ఇదే పరిస్థితి ఉందని అన్నారు. గట్టు మండలంలో ఉపాధ్యాయుల కొరతతో రోజురోజుకి పాఠశాలకు విద్యార్థులు రాలేని పరిస్థితి ఏర్పడు తుందన్నారు. అంతే కాకుండా బాల కార్మికులు ఏర్పడే పరిస్థితి ఉందని అన్నారు. అధికారులు స్పం దించి విద్యా వాలంటీర్లను, డిప్రెషన్ పైన ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లును వివరణ..

పాఠశాలలోని ఉపాధ్యాయుల కొరత ఉన్నది వాస్తవమే. ఇదే పాఠశాలలో ఆరు మంది ఉపాధ్యాయులు ఉండేవారు. వారు ఇటీవల బదిలీపై నలుగురు వెళ్లారు. కానీ ఈ పాఠశాలకు లింగాపురంలో ఉండే టీచర్ వారికి బదిలాడు కానీ చమను కంతోటి గ్రామంలో ఉపాధ్యాయులు లేక డిప్రెషన్ పైన అక్కడ వెళ్లారని, ఆయనని అడుగగా నేను ఐదు రోజులు లీవ్‌లో ఉన్నారు వచ్చిన వెంటనే పాంశాలలోకి జాయిన్ అవుతానని వివరణ ఇచ్చారు.

ఎంఈఓ నరసింహులు వివరణ..

ఉపాధ్యాయుల కొరతపై కలెక్టర్ , డీఈఓలకి లెటర్ పెట్టాం. విద్యా వాలంటీర్లనిప్రమోట్ చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కాంట్రాక్టర్లు కార్మికులకు గుర్తింపుకార్డులు, ఉద్యోగ భద్రత కల్పించకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం దుర్మార్గమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలో మిషన్ భగీరథ ఐహెచ్‌పీ కంపెనీ కింద పనిచేస్తున్న కార్మికుల ఏడు నెలల పాటు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని , ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు కోకొల్లలుగా ఉన్న కాంట్రాక్టర్లు , అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు వీరిని గుమస్తాలుగా చూశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయిన జీతాలు పెంచి ఉద్యోగులకు భద్రత, గుర్తింపు, ఈ ఎస్ ఐ సౌకర్యాలు, బోనస్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. 7నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎట్లా గడుస్తాయని ప్రశ్నించారు. ఎవరైనా జీతాలు హక్కులు అడిగితే నిర్లక్ష్యంగా తొలగించడం ఎంతవరకు సమం జసం అన్నారు. జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్ బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు . బోనస్ లు లేని కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు మాత్రమే అన్నారు. కార్మికులు మాట్లాడుతూ కలెక్టర్ వెంటనే 7నెలల పెండింగ్ జీతాలు వేయించాలని కోరారు. కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు .అనంతరం కలెక్టర్ లేకపోవడంతో ఆఫీస్ ఏఓ భద్రప్పకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మిషన్ భగీరథ కార్మికులు కిరణ్, బెమేష్ నరసింహులు, వెంకట్, పవన్, కళ్యాణ్ అనుమంత్, వేరేష్, రాములతో పాటు 70మంది కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆహ్వానం

నవ తెలంగాణ- అలంపూర్

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన ఎదవ శక్తిపీఠం జోగులాంబ దేవి ఆలయంలో నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావలసిందిగా ఆహ్వానిస్తూ సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని హైదరాబాదులోని వారి నివాస గృహంలో ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధన అర్చకులు ఆనంద్ శర్మలు ఆహ్వానించారు.





ధాన్యాన్ని అరబెట్టి తీసుకురావాలి

- మార్కెట్ చైర్మన్ కుర్వ హనుమంతు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. మార్కెట్ కమిటీ చైర్మన్ కే. నల్ల హనుమంతు సోమవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పర్యటించి రైతులతో మాట్లాడారు. మార్కెట్‌కు తీసుకువచ్చిన వేరుశెనగ, ఆముదంను పరిశీలించారు. రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు అరబెట్టి, శుభ్రపరచి తీసుకురావాలని రైతులకు సూచించారు. మార్కె ట్‌కు 4790 బస్తాల వేరుశనగ, 210 బస్తాల ఆముదాలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నరసింహ, కురుమన్న, డైరెక్టర్లు సి. అంజనేయులు రజక , తిరుపతన్న, లలితమ్మ, రైతులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిష్కరించుకోండి

- గద్వాల ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన బాధితులు జిల్లా కోర్టు సముదా యంలో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ఇంకా వారం రోజులు తమకేసులు పరిష్కరించుకోవడానికి అవసరకాశం ఉన్నట్లు గద్వాల ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు సోమవారం ఒక ప్రకటనలో కో రారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసులో పట్టుబడ్డ వాహన దారులు లోక్ అదాలత్ లో తక్కువ జరి మానా తో మీ కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. నేరస్తులకు జైలుకు వెళ్లకుండా కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మీ వివరాలు తెలియచేసి, కోర్టు విధించిన జరిమానాను చెల్లిం చాలని కోరారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



ఇటిక్యాల - నవతెలంగాణ

ఎర్రవల్లి మండలానికి నూతన తహసీల్దార్‌గా నరేష్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజల సమస్యలపై పరిసర ప్రాంతాల సమస్యలపై పూర్తి అవగాహనతో అత్యున్నత ఆలోచన విధానంతో ప్రజలకు మీ సేవలు అందాలని ప్రజల సాధక బాదకాలపై సుదీర్ఘ ఆలోచన విధానంతో మీ మెరుగైన సేవలతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆశిస్తూ ప్రజల ఆశీర్వాదం మీరు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ మద్దిలేటి, రాజు, భాస్కర్ రెడ్డి, ఉమాపతి నాయుడు, వెంకటేష్, శ్రీనివాసులు, ముని స్వామి, ఈదన్న నాయుడు, తిమ్మారెడ్డి, సత్యం నాయుడు, రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటే సాధారణ ప్రసవం

- డాక్టర్ ఏంజెల్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే సాధారణ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్ ఏంజెల్ అన్నారు. సంగాల సెంటర్ లోని ,గర్భిణీలను డాక్టర్. ఏంజెల్ సోమవారం పరీక్షించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సకాలంలో తీసుకోవాల్సిన పరీక్షలను తగు సమయంలో తీసుకొని ఆరోగ్యంగా ఉన్నట్లయితే సాధారణ ప్రసవం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు, చేసుకునేందుకు వారికి అవగాహన కల్పించారు. మొదటిసారి గర్భం ధరించిన గర్భిణులను ప్రత్యేకంగా పరీక్షించి , సరైన సమయంలో బలవర్ధకమైన పోషకాహారం తీసుకున్నట్లయితే తల్లి, బిడ్డ క్షేమంగా ఉండి సాధారణ ప్రసవం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాన్పు కాన్పుకు మధ్య ఎడమ ఉండి, కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించే విధంగా తెలిపారు. రక్తహీనత గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాన్పు సమయంలో, అత్యవసర సమయాల్లో 108 వాహనాన్ని, జిల్లా ఆసుపత్రికి పరీక్షల కోసం వెళ్లేందుకు 102 వాహనాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, సూపర్వైజర్, విజయభాస్కర్, ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ ఎల్.టీ.ఐ మినీ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బల్గేర గ్రామపంచాయతీలో సోమవారం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మురళీధర్‌గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వ హించి, అవస రమైన వారికీ మెడిసిన్‌ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో (ఫార్మసిస్ట్) జిలాని (స్టాఫ్ నర్సు) రాగిణి బలిగెర సీ ఓ ప్రతాప్ పాల్గొన్నారు.